నిపుణ
పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



- కేజ్రీవాల్‌కు ముందస్తు బెయిల్ మంజూరు
- మహారాష్ట్రలో ఉపాధ్యాయులకు డ్రెస్‌కోడ్
- సీఏఏపై సుప్రీంకోర్టుకు కేరళ సర్కారు
- గేట్ 2024 ఫలితాలు విడుదల
- చైనాలో తోకతో జన్మించిన శిశువు!

..లోపలి పేజీల్లో



ఆదివారం SUNDAY | 17.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14 + 4 + 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14 + 4 + 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 282 ‖ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మతో రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం రంగారెడ్డి జిల్లా పీర్జాదిగూడలో మేయర్ జక్క వెంకటేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

# ఇది అక్రమ అరెస్ట్

## అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ

## న్యాయచరిత్రలో బ్లాక్‌డే: కవిత లాయర్

- సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీని ఉల్లంఘించారు
- మూడు రోజులు ఎందుకు ఆగలేకపోయారు?
- ఇది సర్వోన్నత న్యాయస్థానాన్ని వెక్కిరించడమే
- కవితను సీబీఐ 'సాక్షి'గా పేర్కొంటున్నది.. ఈడీ 'నిందితురాలు' అని చెప్తున్నది. ఏది నిజం?
- సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో ఎమ్మెల్సీ కవిత తరఫున న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు
- మా హామీ వ్యవధి 10 రోజులు మాత్రమే
- సుప్రీం మధ్యంతర ఉత్తర్వులివ్వలేదు: ఈడీ
- **కవితకు 7 రోజుల కస్టడీ.. ఇంటి భోజనం, కుటుంబసభ్యులను కలిసేందుకు అనుమతి**

హైదరాబాద్, మార్చి 16 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు అక్రమమని, అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని, న్యాయ చరిత్రలో చీకటి దినం అని ఆమె తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో..శనివారం ఈడీ అధికారులు కవితను హాజరుపరిచారు. జస్టిస్ నాగ్‌పాల్ ధర్మాసనం ముందు జరిగిన విచారణలో కవిత తరఫున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపిస్తూ.. ఈడీ అనేక ఉల్లంఘనలకు పాల్పడిందని, సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీని సైతం ఉల్లంఘించిందని చెప్పారు. కవిత నిరుడు మార్చి 11న, 20న, 21న ఈడీ విచారణకు హాజరయ్యారని గుర్తుచేశారు. ఆ సమయంలోనే మహిళలను ఈడీ విచారించే అంశంపై నళినీ చిదంబరం దాఖలు చేసిన కేసులో కవిత ఇంప్లీడ్ అయ్యారని గుర్తు చేశారు. ఈడీ ఇచ్చిన సమన్లు, నమోదు చేసిన కేసును › 2వ పేజీలో



ఢిల్లీలో శనివారం ఈడీ కార్యాలయం నుంచి ప్రత్యేక కోర్టుకు కవితను తీసుకెళ్తున్న అధికారులు

## నిర్దోషిగా బయటకు వస్తా

ఏ తప్పూ చేయలేదు.. న్యాయమే గెలుస్తుంది

బీజేపీ రాజకీయ కుట్రతోనే ఈ అరెస్టు

జాగృతి సేవల్లో ఎక్కడా లోటు రానివ్వద్దు › 2

కోర్టు ఆవరణలో జాగృతి, కుటుంబసభ్యులతో కవిత

# మోదీ - ఈడీపై ఆగ్రహజ్వాల

## కవిత అక్రమ అరెస్టుపై బీఆర్‌ఎస్ కన్నెర్ర

- నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు
- నల్లబ్యాడ్జీలు ధరించి జాగృతి శ్రేణుల నిరసన
- రాష్ట్రమంతా ప్రధాని మోదీ దిష్టిబొమ్మల దహనం
- కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు

(న్యూస్‌నెట్‌వర్క్ - నమస్తేతెలంగాణ): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుపై శనివారం బీఆర్‌ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలు చేతబట్టి నిరసన తెలిపాయి. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. ప్రధాని దిష్టిబొమ్మలకు నిప్పుపెట్టి ఆగ్రహజ్వాలను రగిలించాయి. ఈ నిరసన కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కవిత అక్రమ అరెస్టును తీవ్రమైన స్వరంతో ముక్తకంఠంతో ఖండించారు. కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్.. మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలోని పల్లెమీది చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు.. హుజూరాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరాస్తాలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక.. చొప్పదండి నియోజకవర్గంలోని › 2వ పేజీలో

- **సాగునీటి కోసం నిరసన**



నీళ్లందక పొట్టదశలో ఉన్న వరి ఎండుతున్నదని రైతులు రోడ్డెక్కారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల జిల్లా నర్సింగాపూర్ రైతులు మూడపల్లి రహదారిపై ఇలా బైఠాయించారు.

# నీటి కొరత నిజమే

- సాగునీటి సమస్య ఉన్నది వాస్తవమే..తప్పంతా గత ప్రభుత్వానిదే
- ఈ వంద రోజుల్లో అన్నీ చేశామనుకోవడం లేదు
- లోక్‌సభ ఎన్నికలకు వందరోజుల పాలనే రెఫరెండం
- ప్రధాని మోదీకి తెలంగాణ అని పలికే అర్హత లేదు
- ప్రెస్‌మీట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, మార్చి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో వ్యవసాయానికి నీటి కొరత సమస్య ఉన్న మాట నిజమేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంగీకరించారు. అయితే ఈ పాపం పూర్తిగా గత ప్రభుత్వానిదేనని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆదివారంతో వంద రోజులు పూర్తి కానున్నది. ఈ నేపథ్యంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, రాజ్యసభ సభ్యుడు ఎం అనిల్‌కుమార్ యాదవ్‌తో కలిసి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు రేవంత్‌రెడ్డి బదులిస్తూ రాష్ట్రంలో సాగునీటి కొరత సహా అనేక సమస్యలున్నాయని.. గత ప్రభుత్వం చేసిన పాపాలింకా కొనసాగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వం ముందస్తు › 9వ పేజీలో

## బీఆర్‌ఎస్ - బీఎస్పీ పొత్తు చిత్తుకు

# బీజేపీ ఎత్తు!

## బీఎస్పీకి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ రాజీనామా



బీజేపీని నిలువరించేందుకే బీఆర్‌ఎస్‌తో బీఎస్పీ పొత్తు పెట్టుకొన్నది. కానీ, మా పొత్తు నచ్చని ప్రధాని మోదీ, అమిత్‌షా ద్వయం.. బీఎస్పీ జాతీయ నాయకత్వంపై ఒత్తిడి తెచ్చింది. పొత్తు ధర్మం ప్రకారం ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా కలిసి నడవాల్సి ఉంటుంది. పొత్తు రద్దు చేసుకోవాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నేను బీఎస్పీకి రాజీనామా చేస్తున్నాను.

\- ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

- పొత్తు విచ్ఛిన్నానికి అధిష్ఠానంపై మోదీ-షా ఒత్తిడి
- నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పార్టీకి రాజీనామా చేస్తున్నా
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్న
- బీజేపీ కుట్రలకు తలవంచను.. స్నేహధర్మాన్ని వదలను
- రాజ్యాంగ రక్షణకు లౌకిక వాదాన్ని బతికించుకోవాలి
- కేసీఆర్‌తో కలిసి పనిచేస్తా.. త్వరలో కార్యాచరణ
- బహుజనులకు అన్యాయం చేయను: ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, మార్చి 16 (నమస్తే తెలంగాణ): బహుజన్ సమాజ్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. బీఎస్పీ, బీఆర్‌ఎస్ పొత్తు రద్దు చేసుకోవాలని బీఎస్పీ నాయకత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా, రాష్ట్రంలో బహుజనుల ప్రయోజనాల కోసం, దేశంలో రాజ్యాంగ రక్షణ కోసం, లౌకికవాదాన్ని బతికించటం కోసమే తాను బీఎస్పీకి రాజీనామా చేస్తున్నట్టు ఆయన తెలిపారు. బీజేపీ కుట్రలు, పన్నాగాలకు తలొగ్గి బహుజనులకు అన్యాయం చేయలేనని వెల్లడించారు. తెలంగాణ వాదం, బహుజన వాదం ఒకటేనని స్పష్టం చేశారు. శనివారం నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకొని కేసీఆర్‌తో చర్చలు జరిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పొత్తు, అనంతర పరిణామాలను చర్చించినట్టు తెలిసింది. ఈ సందర్భంగా తాను బీఎస్పీకి రాజీనామా చేసినట్టు కేసీఆర్‌కు తెలిపారు. భేటీ అనంతరం ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. › 2వ పేజీలో

# అకాల నష్టం



- సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల్లో వడగండ్ల వాన
- భారీగా దెబ్బతిన్న పంటలు.. రైతన్న కన్నీరు
- పంటచేతికొచ్చే దశలో నేలవాలిన వరి › 9

# 404 పోస్టులు నింపలే!

- అర్హులైన అభ్యర్థులు లేకనే ఆ పోస్టులు మిగిలాయట!
- పరీక్ష జరిపి రిజల్ట్ ప్రకటించిన పోస్టులు 8,708
- 1:1 జాబితా నుంచి భర్తీ చేసినవి 8,304 మాత్రమే
- అందులో మళ్లీ 3 వేలకుపైగా ఖాళీకాక తప్పని దుస్థితి
- కామన్ పేపర్ పెట్టడం, రిలింక్విష్మెంట్ లేకపోవడం కారణం
- అభ్యర్థులు ఆందోళనకు దిగుతున్నా స్పందించని ప్రభుత్వం

› 9


